Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 281
పేజీలు : 3
ఆదివారం-10 మే, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

టీ-మీడియా
మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

తేదీ : 9-5-26 శుక్రవారం హైదరాబాద్ పేజీలు : 4 | వెల : ₹ 5.00

టీ మీడియా లో
ఉచిత సేవలు లేవు

BREAKING NEWS

డిజిటల్ మీడియా లో అగ్రగామిగా ఉన్న టీ మీడియా (తెలుగు డిజిటల్)లో ఉచిత సేవలు నిలిపి వేయడం జరిగింది.

గమనిక: మానవీయ కోణం వార్తలు/ప్రతిఫలం ఆశించని సేవా కార్యక్రమాలకు ఉచితం.

ముఖ్యంగా ప్రెస్ నోట్లు/వ్యాపార అనుబంధ వార్తలు/ ప్రైవేట్ విద్యా, వైద్య సంస్థలు వారి వారి ప్రచురణ, ప్రసారం కు నిర్ణీత రుసుము చెల్లించాలి.

మాకు ఆఫీసు అద్దె, సిబ్బంది సేవలు, కరెంట్, నెట్ లాంటివి ఉచితంగా రావడం లేని కారణంగా సేవ రుసుము నిర్ణయం చేయడం జరిగింది.

ఇట్లు
టీ మీడియా family

ఫోన్ నెంబర్లు : 8919710365, 7382990365, 85004593435
Email : tmediachannel1@gmail.com

## టీవీకేకు వీసీకే, ఐయూఎంల మద్దతు

# ప్రభుత్వ ఏర్పాటుకు

# లైన్ క్లియర్



## విజయ్ నేడు ప్రమాణస్వీకారం

**టీ మీడియా ,మే 9 , చెన్నై :**

తమిళనాడులో రాజకీయ అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడింది. సుదీర్ఘ చర్చల అనంతరం, విజయ్? నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కజగం' (టీవీకే)కు, 'విడుతలై చిరుతైగల్ కట్చి' (వీసీకే) బేషరతు మద్దతు ప్రకటిస్తూ ఒక లేఖను అందజేసింది. వీసీకే వ్యవస్థాపకుడు, లోక్?సభ ఎంపీ తోల్? తిరుమావళవన్? ఈ మద్దతు లేఖను టీవీకే ప్రధాన కార్యదర్శి, ఎన్నికల వ్యూహకర్త అధవ్ అర్జునకు ఇచ్చారు. దీనితో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మ్యాజిక్ ఫిగర్? విజయ్?కు లభించింది. ఇది జరిగిన కొద్ది సేపటికే ఐయూఎల్? పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు విజయ్?కు సపోర్టు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనితో టీవీకే బలం 120కు చేరింది. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్ ను కలిసి సమర్పించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అంగీకరిస్తే తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

వీసీకే నేతలతో సమావేశం జరిగిన అనంతరం బయటకు వచ్చిన అధవ్? అర్జున, మీడియాకు ఆ లేఖను చూపిస్తూ "వెట్రి, వెట్రి, వెట్రి" (విజయం) అని నినాదం చేశారు. విజయ్ సీఎం కానున్నారని చెబుతూ, ఆయనను కలిసేందుకు బయలుదేరారు.

### - ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్?

విజయ్? కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. కానీ ఆయన మ్యాజిక్ ఫిగర్?కు 10 సీట్ల దూరంలో ఉండిపోయారు. తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 సీట్లు ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 118 సీట్లు కావాలి. విజయ్ రెండు చోట్ల పోటీ చేయడం వల్ల ఆయన బలం 108 నుంచి 107కు తగ్గింది. దీనితో విజయ్? ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అవకాశం ఇవ్వలేదు. దీనితో ఒక్కసారిగా తమిళ రాజకీయాలు వేడెక్కాయి.



ఈ నేపథ్యంలో కాంగ్రెస్, డీఎంకే కూటమి నుంచి బయటకు వచ్చి విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. దీనితో యూపీఏ కూటమి నుంచి డీఎంకే బయటకు వచ్చేసింది. ఆ తరువాత, బద్ధశత్రువులైన డీఎంకే, అన్నాడీఎంకే కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయనే వార్తలు కూడా హల్?చల్? చేశాయి.
చివరికి సీపీఐ, సీపీఐ(ఎం) విజయ్? టీవీకే పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించాయి. అయితే వీసీకే మాత్రం మద్దతు ఇవ్వడంపై చాలా తర్జనభర్జనలు పడింది. ఉపముఖ్యమంత్రి పదవి సహా కీలక శాఖల కావాలంటూ, విజయ్?కు మద్దతు ఇచ్చే వ్యవహారాన్ని నాన్చుతూ వచ్చింది. దీనితో తమిళనాట ఎప్పుడు ఏమవుతుందోననే ఉత్కంఠ పెరిగిపోయింది. చివరికి శనివారం వీసీకే, టీవీకేకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించింది. తమిళ ప్రజలకు స్థిరమైన, ప్రజాస్వామ్య పాలన అందించే ఉద్దేశంతోనే ఈ బేషరతు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొంది. దీనిని గవర్నర్? తన రికార్డుల్లోకి తీసుకోవాలని కోరింది. దీనితో విజయ్ పార్టీ బలం 118కి చేరింది. ఇది జరిగిన కొద్ది సేపటికే ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. దీనితో అనూహ్యంగా విజయ్?కు 120 సభ్యుల మద్దతు లభించినట్లు అయ్యింది. దీనితో ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. ఇక గవర్నర్? అనుమతే తరువాయి. అందుకే విజయ్ గవర్నర్ అపాయింట్?మెంట్ కోరారు. అయితే ప్రస్తుతం గవర్నర్ అపాయింట్?మెంట్ ఖరారు కాకపోవడంతో విజయ్ టీవీకే కార్యాలయానికి వెళ్లారు. సంఖ్యాబలం ఉంది కాబట్టి ఇక గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్?ను ఆహ్వానించక తప్పని పరిస్థితి ఏర్పడింది. కనుక తమిళనాడులో టీవీకే ఏర్పాటు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. కాగా, జోసెఫ్? విజయ్ చంద్రశేఖర్?? ప్రమాణస్వీకార కార్యక్రమానికి నెహ్రూ స్టేడియంలో ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## బంగాల్‌లో 'సువేందు' శకం

**• బీజేపీ తొలి సీఎంగా ప్రమాణం**

**టీ మీడియా, మే9, ఢిల్లీ బ్యూరో :**



బంగాల్‌లో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. బంగాల్ 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి శనివారం బాధ్యతలు చేపట్టారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్? ఆర్?ఎన్? రవి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. 1971తర్వాత కలకత్తాయేతర జిల్లా నుంచి సీఎం పదవి చేపట్టిన మొదటి వ్యక్తిగా సువేందు అధికారి నిలిచారు. ఒకప్పుడు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి సన్నిహితుడిగా ఉన్న సువేందు అధికారి, ఇప్పుడు ఆమెనే ఓడించి సీఎం పగ్గాలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలోనే బీజేపీ శాసనసభ్యులు దిలీప్ ఘోశ్, అగ్నిమిత్రా పాల్, అశోక్ కీర్తనియా, నితీశ్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడూ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడు సహా పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో పాటు పలు ఎన్?డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు పాల్గొన్నారు.ప్రమాణస్వీకారానికి ముందు ఓ వాహనంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు సువేందు అధికారి వేదిక వద్దకు వచ్చారు. ఈ క్రమంలో అక్కడకు వచ్చిన ఎన్డీఏ మద్దతుదారులకు అభివాదం చేస్తూ ఇద్దరూ ముందుకు సాగారు. అక్కడున్న వారంతా ప్రధాని మోదీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. వేదిక వద్ద రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి మోదీ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముందు పలువురు కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. సంప్రదాయ దుస్తుల్లో కళాకారులు నృత్యప్రదర్శన చేశారు. మరికొందరు సంగీత వాయిద్యాలతో అలరించారు.

### - సీనియర్ నేత కాళ్లు మొక్కిన ప్రధాని

ఈ కార్యక్రమంలో ఆసక్తికర సన్నివేశం ఒకటి జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ వేదికపై ఓ వృద్ధుడి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న సంఘటన వేడుకలో ప్రత్యేకంగా నిలిచింది. బంగాల్?లో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుండటంతో ఆ రాష్ట్ర బీజేపీ సీనియర్ నేతల్లో ఒకరైన 98 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌ను ఈ కార్యక్రమానికి కమలదళం ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఆయనను గౌరవించి సత్కరించింది. ఈ సందర్భంగా వేదికపై ప్రధాని మోదీ ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మఖన్‌లాల్ పాదాలకు నమస్కరించి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు ప్రధాని. 1952లో కశ్మీర్‌లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీతో పాటు ఉద్యమంలో పాల్గొన్న మఖన్‌లాల్ అక్కడ భారత జెండా ఎగురవేసిన ఘటనలో జైలుకెళ్లారు. స్వతంత్ర భారతంలో జరిగిన జాతీయోద్యమం సమయంలో కీలకంగా వ్యవహరించారు.

### - 'సోనార్ బంగ్లా యుగం ప్రారంభం'

బంగాల్?లో సోనార్ బంగ్లా యుగానికి అధికారికంగా శ్రీకారం చుట్టామని సువేందు అధికారి పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు సవేందుకు అధికారి ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'బంగాల్?కు ఇది చారిత్రాత్మక ఉదయం. విజనరీ నాయకుడు ప్రధాని మోదీ మోదీని సిటీ ఆఫ్ జాయ్‌కు స్వాగతించడం గర్వకారణం. స్వాతంత్ర్యం తర్వాత బంగాల్?లో తొలి బీజేపీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేస్తుండటం ద్వారా మన స్థాపకుల కలలను సాకారం చేస్తున్నాం. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగిన దుర్వినియోగ పాలనకు నేటితో ముగింపు పలుకుతున్నాం. ఇక నుంచి అభివృద్ధి, శాంతి, సుసంపన్నత లక్ష్యంగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇది సోనార్ బంగ్లా యుగానికి అధికారిక ఆరంభం' అని సువేందు అధికారి ఎక్స్?లో రాసుకొచ్చారు.2026 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుంది. గత 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్? పాలనను అంతం చేసింది. ఇక టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. సువేందు అధికారి నందిగ్రామ్, భవానీపూర్ నియోజకవర్గాల నుంచి పోటీ చేశారు. భవానీపూర్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై 15 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది.

## భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు



**• సీఎం రేవంత్ రెడ్డి**

**• రాష్ట్రాన్ని 3భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు**

**టీ మీడియా, మే 9, హైదరాబాద్ బ్యూరో :**

పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలని తెలిపారు.

### - మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం

హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, సిగ్నల్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని మల్టీ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్కింగ్ ఇబ్బందులు అధిగమించేందుకు మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు.

### - అభివృద్ధిని 3 భాగాలుగా విభజించుకున్నాం

తెలంగాణ రాష్ట్రాన్ని 3 భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రెర్‌గా అభివృద్ధిని 3 భాగాలుగా విభజించుకున్నామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా గుర్తించామని, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రెర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని వెల్లడించారు.

### - ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి, సంస్కృతికి అనుసంధానించబోతున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని వెల్లడించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని పేర్కొన్నారు.

## నేడు ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన

**• రూ.9,400 కోట్ల పనులకు శంకుస్థాపనలు**



**టీ మీడియా, మే 9, హైదరాబాద్ బ్యూరో :** ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆదివారం రాష్ట్రానికి రానున్న మోదీ రూ.9 వేల 400 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. బంగాల్‌లో పార్టీ విజయంతో ఉత్సాహంతో ఉన్న కమలనాథులు ప్రధాని పాల్గొనే బహిరంగసభకు విస్తృత ఏర్పాట్లు చేశారు. తెలంగాణపై బీజేపీ గురిపెట్టిందన్న ప్రచారం నడుమ మోదీ ప్రసంగంపై ఆసక్తి నెలకొంది.

మిగతా 3లో..

## మోడీ సభ నుంచి బండి సంజయ్ ఔట్

**కుమారుడు పోక్సో కేసులో ఇరుకుక్కోవడమే**

**టీ మీడియా, మే 9, హైదరాబాద్ బ్యూరో:** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే సభకు బండి దూరమయ్యారు. బీజేపీ పెద్దలు, స్థానిక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ కార్యక్రమంలో ఎంపీకి చోటు దక్కలేదు. మోడీ సభకు ఆహ్వానితుల జాబితాలో బండి పేరు లేదు. ఎందుకంటే.. బండి సంజయ్ కుమారుడు పోక్సోకేసులోఇరుకుక్కోవడమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఒకవేళ కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి అయిన బండి సంజయ్‌ను సభకు ఆహ్వానిస్తే అభాసుపాలవ్వడం తప్పదని భావించి బీజేపీ నాయకత్వం ఆయనను పక్కన పెట్టేశారనే వార్తలు వినిపిస్తున్నాయి.
తెలంగాణ బీజేపీలో తన మార్క్ రాజకీయం నడిపే బండి సంజయ్‌కు దిమ్మతిరిగే షాక్. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ




సభలో ఎన్నో గొప్పలు చెప్పాలని కలలు కన్న బండి అనూహ్యంగా సభకు దూరమయ్యారు. కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు నమోదవ్వడంతో ఆహ్వానితుల జాబితాలో ఆయనకు చోటు దక్కలేదు.తెలంగాణ వార్తలు

### వీళ్లకే ఆహ్వానం

ప్రధాని సభకు గవర్నర్ ప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర పెట్రోలియం మంత్రి హర్షదీప్ సింగ్ పూరీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ సురేశ్ గోపీ, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను మాత్రమే ఆహ్వానించారు. ఆదివారం సికింద్రాబార్ పరేడ్ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి మొదలవ్వనుంది.

### బలవంతంగా మద్యం తాగించి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

## మోడీ, రాహుల్ చెప్పండి..

**• బండి కుమారుడిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు?**



3లో..

# డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిసిందా?

- నిర్లక్ష్యం చేస్తే లైసెన్స్ రద్దు.. నిబంధనలు

**టీ మీడియా, మే9, ఢిల్లీ బ్యూరో:**

భారతదేశంలో వాహనం నడిపే ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ అనేది ప్రాథమిక, అత్యంత ముఖ్యమైన పత్రం. ఇది కేవలం వాహనం నడపడానికి అనుమతి మాత్రమే కాదు, ఒక కీలకమైన గుర్తింపు కార్డు కూడా. అయితే, చాలామంది తమ లైసెన్స్ గడువు ముగిసినా పునరుద్ధరించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుంటారు. ఈ నిర్లక్ష్యం భారీ జరిమానాలకు దారితీయడమే కాకుండా, మీ లైసెన్స్ శాశ్వతంగా రద్దు అయ్యేలా చేస్తుంది. మోటారు వాహన చట్టం ప్రకారం, సాధారణంగా వ్యక్తిగత వాహన లైసెన్స్ పొందినప్పుడు అది 20 సంవత్సరాలు లేదా సదరు వ్యక్తికి 40 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు అంటే ఏది ముందైతే అది చెల్లుబాటు అవుతుంది. 40 నుండి 50 ఏళ్ల మధ్య వయస్సు వారికి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి పునరుద్ధరించాలి. 50 ఏళ్ల తర్వాత దీని కాలపరిమితి 5 సంవత్సరాలకు తగ్గుతుంది. అంటే ప్రతి ఐదేళ్లకు ఒకసారి వైద్య ధృవీకరణ పత్రంతో రిన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది.

మీ లైసెన్స్ గడువు ముగిసిన తర్వాత ప్రభుత్వం 30 రోజుల గ్రేస్ పీరియడ్ అందిస్తుంది. ఈ నెల రోజుల లోపు మీరు ఎటువంటి అదనపు అపరాధ రుసుము లేకుండా పునరుద్ధరణ దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ, ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం గడువు ముగిస్తే మాత్రం సమస్య తీవ్రమవుతుంది.




**నిబంధనల ప్రకారం:**

1. మళ్లీ డ్రైవింగ్ టెస్ట్: ఒక సంవత్సరం దాటితే, రవాణా శాఖాధికారులు మిమ్మల్ని మళ్లీ డ్రైవింగ్ పరీక్షకు హాజరుకావాలని కోరే అవకాశం ఉంది.
2. కొత్త లైసెన్స్‌గా పరిగణన: మీ పాత లైసెన్స్ రద్దు చేసి, మీరు మొదటి నుంచి అంటే లెర్నర్ లైసెన్స్ నుండి ప్రక్రియను ప్రారంభించాల్సి రావచ్చు.
3. భారీ జరిమానా: గడువు ముగిసిన లైసెన్స్‌తో పట్టుబడితే ట్రాఫిక్ పోలీసులు భారీగా జరిమానా విధిస్తారు.

**ఆన్‌లైన్‌లో పునరుద్ధరణ ప్రక్రియ**

ప్రస్తుతం రవాణా శాఖ సేవలు చాలా వరకు డిజిటల్ అయ్యాయి. మీరు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంట్లోనే కూర్చుని దరఖాస్తు చేసుకోవచ్చు:

- వెబ్‌సైట్ సందర్శన: కేంద్ర రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్(https://parivahan.gov.in)ను సందర్శించండి.
- సేవ ఎంపిక:'ఆన్‌లైన్ సేవలు'లో 'డ్రైవింగ్ లైసెన్స్ సంబంధిత సేవలు' ' పై క్లిక్ చేయండి.
- రాష్ట్ర ఎంపిక: మీ రాష్ట్రాన్ని (ఉదాహరణకు తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్) ఎంచుకోండి.
- దరఖాస్తు: ఆప్షన్‌ను ఎంచుకుని, మీ లైసెన్స్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేయండి.
- పత్రాల అప్‌లోడ్: మీ పాత లైసెన్స్, ఆధార్ కార్డ్, ఫోటోలను అప్‌లోడ్ చేయండి.
- ఫీజు చెల్లింపు: నిర్ణీత రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించి, రశీదును ప్రింట్ తీసుకోండి.

**అవసరమైన పత్రాలు:**

పునరుద్ధరణ సమయంలో ఈ క్రింది పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి:

1. గడువు ముగిసిన అసలు డ్రైవింగ్ లైసెన్స్.
2. ఆధార్ కార్డ్ (చిరునామా, గుర్తింపు రుజువు కోసం).
3. ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు.
4. ఫారం 1- ఎ : దరఖాస్తుదారు వయస్సు 40 ఏళ్లు దాటితే తప్పనిసరిగా డాక్టర్ సంతకం చేసిన వైద్య ధృవీకరణ పత్రం సమర్పించాలి.

డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగియకముందే పునరుద్ధరించుకోవడం బాధ్యతాయుతమైన పని. ఇది మిమ్మల్ని చట్టపరమైన ఇబ్బందుల నుండి కాపాడటమే కాకుండా, ప్రమాద సమయాల్లో ఇన్సూరెన్స్ క్లెయిమ్ పొందడానికి కూడా చాలా అవసరం. కాబట్టి, వెంటనే మీ లైసెన్స్ గడువును తనిఖీ చేసుకోండి!



# స్వీయ గణన లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో జనగణన-2027లో భాగంగా స్వీయ గణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం నిర్వహించిన మారథాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన మారథాన్ పాలిటెక్నిక్ కళాశాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా కారణంగా 2021 లో నిర్వహించాల్సిన జనగణన ప్రక్రియ ఆలస్యమైందని, ఇప్పుడు దేశవ్యాప్తంగా డిజిటల్ విధానంలో జనగణన చేపడుతున్నట్లు తెలిపారు. మే 11 నుండి జూన్ 10 వరకు జిల్లాలో సుమారు 13 వేల మంది సిబ్బంది ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో పాల్గొని వివరాలు సేకరిస్తారని చెప్పారు. ప్రజలు స్వీయ గణన ద్వారా తమ వివరాలను తామే నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. సరైన సమాచారం ద్వారా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. ప్రజల వివరాలు పథకాల నమోదులో ఎక్కడ వినియోగించడం జరగదని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ సమాచారాన్ని ఎన్యూమరేటర్లకు తెలియజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జనగణన విజయవంతానికి మీడియా ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రజలందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి గిరిబాబు, సిపిఓ హరికృష్ణ, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంతలో దొంగతనాల నివారణపై అవగాహన సదస్సు

**టీ మీడియా, మే9, పెబ్బేరు:**

తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన పెబ్బేరు సంతలో ఇటీవల పెరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. బైక్ చోరీలు, సెల్‌ఫోన్ దొంగతనాలు, పిక్‌పాకెటింగ్, నగదు చోరీలు పెరుగుతుండటంతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ అవగాహన సమావేశంలో ప్రజలకు పలు సూచనలు చేశారు. అపరిచితులతో సన్నిహితంగా మెలగకూడదని, తెలియని వ్యక్తులకు లిఫ్ట్‌లు ఇవ్వవద్దని, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, స్థానిక ప్రజలు, వ్యాపారులు పాల్గొన్నారు.




# సంత్ సేవాలాల్ బంజారా కార్పొరేషన్‌కు చైర్మన్‌లను నియమించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలి
- బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్

**టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం తాజాగా పలు కార్పొరేషన్లకు చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లను నియమిస్తూ జి.ఓ.ఆర్.టి నెం.601 విడుదల చేయడం స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ, బంజారా సమాజానికి అత్యంత కీలకమైన సంత్ సేవాలాల్ బంజారా కార్పొరేషన్‌పై మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ అన్నారు. బ్రాహ్మణ, వడ్డెర, మున్నూరుకాపు, యాదవ, వాల్మీకి బోయ తదితర కార్పొరేషన్లకు నియామకాలు చేపట్టిన ప్రభుత్వం, తెలంగాణలో పెద్ద ఎత్తున జనాభా కలిగిన బంజారా గిరిజన సమాజాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ బంజారా కార్పొరేషన్ బంజారా యువత, మహిళలు, నిరుద్యోగులు మరియు పేద కుటుంబాలకు ఆర్థిక, విద్యా, ఉపాధి రంగాల్లో ఎంతో కీలకమైన సంస్థ అని, అలాంటి కార్పొరేషన్‌ను పక్కన పెట్టడం సరైన విధానం కాదన్నారు. బంజారా సమాజానికి న్యాయం చేయాలంటే వెంటనే సంత్ సేవాలాల్ బంజారా కార్పొరేషన్‌కు చైర్మన్ మరియు వైస్ చైర్మన్ నియామకాలు చేపట్టాలని, కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా బంజారా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని శివనాయక్ హెచ్చరించారు.






# వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా ఉచిత నేత్ర పరీక్ష శిబిరం

- మ్యాక్సివిజన్ ఐ కేర్ సహకారం తో నేత్ర పరీక్షలు నిర్వాహణ

**టీ మీడియా, మే 8, ఖమ్మం**

ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరల్డ్ రెడ్ క్రాస్ డే పురస్కరించుకొని ఉచితంగా కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక మ్యాక్సివిజన్ ఐ కేర్ వారి సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొస్టేటీ ఛైర్మన్ వెలిగేటి చంద్ర మోహన్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ సేవాధృకృథం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, అదే విధంగా రెడ్ క్రాస్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ నడుస్తుందని సీనియర్ సిటిజన్లు సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు. ఉచిత నేత్ర పరీక్షల క్యాంప్ నిర్వహించిన మ్యాక్సివిజన్ ఐ కేర్ యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు, ఆర్.రవీంద్ర రావు కె. నర్సయ్య, జనార్ధన్ రావు, మూలగుండ్ల శ్రీహరి,కెఎస్ఎన్ రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, షకీల్ అహ్మద్, మ్యాక్సివిజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న మార్కెట్ వైస్ చైర్మన్

**టీ మీడియా, మే9, పెబ్బేరు:**

పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన క్రికెట్ అకాడమీ కోచ్ శంకర్ -- గాయత్రి వివాహ వేడుక శనివారం మండల పరిధిలోని వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గంధం రాజశేఖర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మండల ఎస్సీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బునాదిపురం నరేందర్, యువనాయకులు ఉత్తం కిరణ్ తదితరులు పాల్గొన్నారు. వివాహ వేడుక ఆత్మీయ వాతావరణంలో జరగగా, కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆంజనేయ స్వామి గరుడ స్తంభ ప్రాణ ప్రతిష్ట

**టీ మీడియా, మే 9, పెబ్బేరు:**

పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామంలో బొడ్రాళ్ళు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, గరుడ స్తంభ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు.



అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ గ్రామంపై ఉండాలని ఆకాంక్షించారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అలాగే ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, సేవలందించిన యువకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు యూనియన్ బ్యాంక్ వరం

- వనపర్తి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ వెల్లడి

**టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో 9:**

వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ముందుకొచ్చింది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా వివిధ వృత్తి ఆధారిత ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతకు ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేస్తోంది. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం పదో తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు ఈ శిక్షణలకు దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి శిక్షణ సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్ శనివారం తెలిపారు. శిక్షణ కాలమంతా అభ్యర్థులకు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తయిన అనంతరం ఆయా రంగాల్లో స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన సలహాలు, మార్గదర్శకంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ముద్రా పథకం ద్వారా రుణాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం మగ్గం వర్క్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని అనిల్‌కుమార్ సూచించారు. తక్కువ వ్యవధిలోనే శిక్షణ పూర్తి చేసి ఆదాయం పొందే అవకాశాలు ఈ కోర్సుల ద్వారా లభిస్తాయని తెలిపారు. మహిళలు, పురుషులు తమ ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా



కోర్సులను ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు. సంస్థలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో టైలరింగ్ (30 రోజులు), మగ్గం వర్క్ (30 రోజులు), సీసీ కెమెరా టెక్నీషియన్ (13 రోజులు), ఫోటోగ్రఫీ ఓ వీడియోగ్రఫీ (31 రోజులు), ఇమిటేషన్ జ్యువెలరీ తయారీ (14 రోజులు),కొవ్వొత్తులు, అగరబత్తుల తయారీ (13 రోజులు),హౌస్ వైరింగ్ (31 రోజులు), ఎల్ఎంవీ కారు డ్రైవింగ్ (31 రోజులు), జనరల్ ఈడీపీ (6 రోజులు), ఎలక్ట్రిక్ మోటార్ రివైండింగ్ సర్వీసెస్ (31 రోజులు), సెల్‌ఫోన్ రిపేర్ అండ్ సర్వీసింగ్ (31 రోజులు), బ్యూటీ పార్లర్ (35 రోజులు), రిఫ్రిజిరేటర్ ఓ ఎయిర్ కండిషనింగ్ వర్క్ (30 రోజులు), టూ వీలర్ మెకానిక్ (30 రోజులు),తేనెటీగల పెంపకం, తేనె తయారీ (20 రోజులు), పుట్టగొడుగుల పెంపకం (10 రోజులు) వంటి అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామీణ యువతీ, యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు కింది ఫోన్ నెంబర్లను 8522088978, 9885940945, 7981684174 సంప్రదించాలని కోరారు.

# ప్రియుడి మర్మాంగాలు కోసేసిన ప్రియురాలు

**టీ మీడియా, మే9, గుజిదేయి :**

ఉత్తరప్రదేశ్‌లో అత్యంత విషాదకరమైన, విస్తుపోయే ఘటన చోటుచేసుకుంది. ప్రేమించిన వ్యక్తి వేరొకరిని వివాహం చేసుకున్నాడన్న కోపంతో, ఒక వివాహిత మహిళ అతనిపై ఘాతుకానికి ఒడిగట్టింది. తన ప్రియుడి మర్మాంగాలను కోసివేసింది. హర్దోయ్ జిల్లాలో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. పాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుజిదేయి గ్రామానికి చెందిన సుధీర్ కుమార్, పంకజ్ అనే వ్యక్తి భార్య అయిన ఆర్తి గత నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరి మధ్య సాన్నిహిత్యం కొనసాగుతుండగానే, సుధీర్‌కు మే 6వ తేదీన జస్మాయి ఖిరౌనా గ్రామానికి చెందిన వేరే యువతితో వివాహం జరిగింది. తనను కాదని సుధీర్ మరో యువతిని పెళ్లి చేసుకోవడాన్ని ఆర్తి తట్టుకోలేకపోయింది. అప్పటి నుండి అతనిపై ప్రతీకారం తీర్చుకోవాలని సమయం కోసం వేచి చూసింది. ఈ క్రమంలోనే, "ఒకసారి మాట్లాడాలి, నిన్ను కలవాలి" అని సుధీర్‌ను నమ్మించి కుర్సెలి గ్రామం వెలుపల ఉన్న ఒక చెరకు తోటకు ఆర్తి పిలిపించింది. ప్రియురాలి మాటలు నమ్మి అక్కడికి వెళ్లిన సుధీర్‌తో ఆమె మొదట వాగ్వాదానికి దిగింది. పెళ్లి విషయమై ఇద్దరి మధ్య గొడవ తీవ్రం కావడంతో, ముందే పథకం వేసుకున్న ఆర్తి తన వద్ద ఉన్న పదునైన బ్లేడుతో సుధీర్ మర్మాంగాలను కోసివేసింది. ఈ దాడితో సుధీర్ తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయి విలవిలలాడాడు. గమనించిన అతని స్నేహితుడు వెంటనే సుధీర్‌ను మోటార్ సైకిల్‌పై షాహాబాద్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు అతడిని జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పాలి పోలీసులు తక్షణమే రంగంలోకి దిగారు. నిందితురాలు ఆర్తిని అగంపూర్ తిరహా వద్ద అదుపులోకి తీసుకున్నారు. నిందితురాలిని ప్రస్తుతం పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఒక వివాహిత ప్రియుడిపై ఇలాంటి కిరాతకానికి పాల్పడటం ఆ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు జరుపుతున్నారు.







## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా

# గుడిపూడి బుచ్చిరామయ్య

### విధేయతకు దక్కిన గౌరవం

**టీ మీడియా, మే 8, ముదిగొండ**

కాంగ్రెస్ పార్టీ ముదిగొండ మండల అధ్యక్షుడిగా వెంకటాపురం గ్రామానికి చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడు గుడిపూడి బుచ్చిరామయ్యను నియమిస్తున్నట్టు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ శనివారం ప్రకటన విడుదల చేశారు. తనను నమ్మి అధ్యక్షుడుగా నియమించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌కి బుచ్చిరామయ్య కృతజ్ఞత తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు సూచనలు, సలహాలు తీసుకుని ముందుకు సాగుతానని, మండల అభివృద్ధికి తోడ్పతానని తెలిపారు. ప్రతి ఒక్కరినీ కలుపుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తానన్నారు. వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గంట వెంకట్రావు, సర్పంచ్ కందుల బాలచందర్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు, గ్రామస్తులు బుచ్చిరామయ్యకి శుభాకాంక్షలు తెలిపారు.

# బ్లాక్‌లో ఐపీఎల్ టిక్కెట్ల అమ్మకం

- సంతకాలు ఫోర్జరీ చేసి మరీ

**టీ మీడియా, మే 9, హైదరాబాద్ బ్యూరో :**
ఐపీఎల్ వచ్చిందంటే బెట్టింగుల గురించి ఆన్‌లైన్ యాప్‌లలో జరిగే మోసాల గురించి మనం తరచూ వింటూనే ఉంటాం. కానీ దానికి పూర్తి భిన్నంగా ఐపీఎల్ క్రేజ్ ను క్యాష్ చేసుకునేందుకు కొందరు కిలాడీలు వేసిన స్కెచ్ చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. చిల్లర మోసాలు చేస్తే ఎక్కడ దొరికిపోతామో అనుకున్నారో ఏమో గాని ఓ భారీ మోసానికే తెర లేపారు. ఏకంగా అత్యున్నత వ్యవస్థల పేరిటే దోపిడీకి తెగబడ్డారు. ఎవరికీ ఏమాత్రం అనుమానం రాకుండా పక్కా పథకంతో నేరం చేశారు. కానీ ప్లాన్ బెడిసి కొట్టి చివరకు పోలీసులకు చిక్కారు. ఇంతకీ ఆ కేటుగాళు వేసిన హైటెక్ స్కెచ్ ఏంటి? ప్లాన్ విఫలమై పోలీసులకు ఎలా చిక్కారు? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం!

**ముగ్గురు అరెస్టు**
ఐపీఎల్ మ్యాచ్?లు అంటే యువతలో ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. ఈ క్రేజ్?నే తమకు అనుకూలంగా మార్చుకున్నారు ముగ్గురు కేటుగాళ్లు. ఏకంగా అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తుల పేర్లను వాడుకుని క్రికెట్ అసోసియేషన్లనే మోసం చేసిన వ్యవహారం సంచలనంగా మారింది. ఉప్పల్ మ్యాచ్ సందర్భంగా పార్కింగ్ ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ మహీంద్రా థార్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయడంతో ఈ ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఉప్పల్ పోలీసులు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.



**అధిక ధరలకు టికెట్ల అమ్మకం**
ఏపీలోని ప్రకాశం జిల్లా కందుకూరు మండలం, పలుకూరు గ్రామానికి చెందిన ఘట్టమనేని అశోక్, కంకాల దినేశ్, సింగమేనని వేణుమాధవ్ అనే ముగ్గురు నిందితులు విలాసాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. నేరం చేసి ఈజీగా దొరకొద్దు అనుకుని ఓ హైటెక్ స్కెచ్ వేశారు. గూగుల్?లో న్యాయమూర్తులు, మంత్రులు, గవర్నర్ల అధికారిక లెటర్ హెడ్స్ డౌన్ లోడ్ చేశారు. వాటిపై ఆయా వీవీఐపీల సంతకాలను అచ్చు గుద్దినట్లు ఫోర్జరీ చేసి ఆ దొంగ లెటర్ హెడ్స్?ను నేరుగా హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్లకు సమర్పించారు. అలా వీవీఐపీల కోటాలో అత్యంత ఖరీదైన కాంప్లిమెంటరీ టికెట్లు ఫ్రీగా పొందారు. వాటిని బయట అమాయకులకు భారీ ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకున్నారు.

**రంగంలోకి దిగిన పోలీసులు**
ఈ కేసులో ప్రధాన నిందితులు ఘట్టమనేని అశోక్, కంకాల దినేశ్, సింగమేనని వేణుమాధవ్ చెన్నైకి చెందిన మరో ముగ్గురితో కలిసి ఈ దందాకు తెరలేపారు. ఉప్పల్?లో రెండు మ్యాచ్?లకు, బెంగళూరులో రెండు మ్యాచ్?లకు ఈ ఫేక్ లెటర్ల ద్వారానే టికెట్లు పొందారు. అయితే రెండోసారి కూడా ఉప్పల్ మ్యాచ్?కు సంబంధించి హెచ్?సీఏ అధికారులకు అదే తరహాలో వీవీఐపీల పేర్లతో లెటర్లు రావడంతో అసలు నిజం బయటపడింది. అనుమానం వచ్చిన హెచ్?సీఏ అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఉప్పల్ స్టేడియం వద్ద పోలీసులకు ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడ్డారు. అదుపులోకి తీసుకుని విచారణ జరపగా బ్లాక్ టికెట్ల దందా గుట్టురట్టైంది.

**క్రికెట్ అసోసియేషన్ వర్గాల్లో తీవ్ర కలకలం**
పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.లక్ష 10 వేలు విలువ చేసే 5 ఐపీఎల్ టికెట్లు, మహీంద్రా థార్ వాహనం, 5 మొబైల్స్?తో పాటు 5 ఫోర్జరీ లెటర్ హెడ్స్?ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు సహకరించిన చెన్నైకి చెందిన ఆశిష్, సెంథిల్, తాన్సిల్ అనే మరో ముగ్గురు వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. కేవలం గూగుల్?ను ఉపయోగించి నిందితులు ఇంతటి మోసానికి పాల్పడటం ఇప్పుడు క్రికెట్ అసోసియేషన్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఇలాంటి ఫేక్ లెటర్లతో ఇంకెన్ని మోసాలకు పాల్పడ్డారన్న కోణంలో పోలీసులు దర్యాప్తును చేస్తున్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు

**టీ మీడియా, మే 9, బషీరాబాద్**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, ఓ బాలిక పరస్పరం పోలీస్ స్టేషన్‌లలో కేసు పెట్టుకున్నారు. కొందరు మిత్రుల ద్వారా పరిచయమైన బాలిక డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేస్తూ, మానసికంగా వేధిస్తుందంటూ నిన్న సాయంత్రం బండి సంజయ్ కుమారుడు భగీరథ్ బాలిక, ఆమె తల్లిదండ్రులపై కరీంనగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భగీరథ్ వాంగుల్మం ఆధారంగా పోలీసులు ఎఫ్?ఐఆర్? నమోదు చేశారు. అటు బాలిక నిన్న రాత్రి మల్కాజ్‌గిరి జిల్లా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో భగీరథ్‌పై ఫిర్యాదు చేసింది. డిసెంబర్ 31వ తేదీన మొయినాబాద్?లోని ఓ ఫంక్షన్ హాల్‌లో తనపట్ల భగీరథ్ అసభ్యంగా ప్రవర్తించినట్లు పేర్కొంది. ఈ మేరకు పోక్సో చట్టం కింద పోలీసులు ఎఫ్?ఐఆర్? నమోదు చేసి విచారణ చేపట్టారు. స్నేహితులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న సమయంలో ఘటన జరిగినట్లు ఫిర్యాదులో బాలిక తెలిపింది. ఇరుపక్షాలపై కేసులు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.




## ఆదిలాబాద్‌లో రగులుతున్న సూరీడు

- వాంతులు, విరేచనాల బారిన చిన్నారులు

**టీ మీడియా, మే 9, ఆదిలాబాద్ :**
'తెలంగాణ కశ్మీర్?'గా పేరుగాంచిన ఆదిలాబాద్?లో సూర్యుడు రగిలిపోతున్నాడు. భానుడి ఎండ తీవ్రతకు చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. వడదెబ్బ తగిలి ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతిరోజు 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల సమయంలో బయట జనాలు కనిపించడమనేది గగనమైపోయింది. పచ్చని చెట్లు, ప్రకృతి సోయగాలతో నిండిపోయిన జిల్లాలో ప్రస్తుతం 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీని ప్రభావం చిన్న నుంచి పెద్దల వరకు అందరిపై పడి, ఆసుపత్రలలో చికిత్స తీసుకునేలా చేస్తుంది. జిల్లాలోని కోలిపురకు చెందిన హురేర్?(11), ఖతీజ(9)లు ఒకే కుటుంబానికి చెందినవారు. ఈ ఇద్దరు పిల్లలకు వారం రోజుల నుంచి శరీరంపై దద్దుర్లు వచ్చాయి. వారిని వారం రోజుల కిందట రిమ్స్ పిల్లల వార్డుకు తీసుకెళ్లారు. అధికమైన ఎండల కారణం వల్లే పిల్లలు అస్వస్థతకు గురైనట్లు డాక్టర్లు చెప్పారు.



**వేడిగాలుల వల్ల పిల్లలకు డయేరియా**
గడిచిన కొంత కాలంగా ఆదిలాబాద్? జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీనివల్ల చాలామంది వడదెబ్బను ఎదుర్కొంటున్నారు. కొందరైతే వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇలా అస్వస్థతకు గురవుతున్నవారిలో చిన్నారుల సంఖ్య ఎక్కువగా ఉంది. పిల్లలు నీడలో ఉన్నప్పటికీ కూడా వేడిగాలులు వీయడం వల్ల డయేరియాతో బాధ పడుతున్నారు. ఏప్రిల్? నెలలో జిల్లాలోని రిమ్స్? హాస్పిటల్?లో 6,066 మంది ఈ లక్షణాలతో చికిత్సలు పొందారు. బోథ్ సీహెచ్‌సీకి అయితే ప్రతి రోజూ 250 మంది బాధితులు వస్తున్నారు. వీరిలో 40 మంది వరకు ఎండల వల్ల అనారోగ్యంతో వచ్చినవారే ఉంటున్నారు.

**అస్వస్థతకు గురైన తొమ్మిది నెలల పాప**
ఎండదెబ్బకు తొమ్మిది నెలల పాప 'ప్రియాంక' వాంతులు చేసుకుంది. తనని ఈ నెల 2న రిమ్స్?లో చేర్పించారు. ఎండ ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల పాపకి వాంతులతో పాటుగా జ్వరం వచ్చిందని డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. వేడి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ప్రియాంక శరీరంపై ఎర్రని దద్దుర్లు కూడా ఏర్పడ్డాయి. కేవలం జిల్లాలోనే కాదు ఏజెన్సీ ప్రాంతాల్లోనూ సూర్యుడి తీవ్రత అధికంగా ఉంది. గాదిగూడ, ఇంద్రవెల్లి, నార్నూర్, జైనూర్ వంటి మండలాల ప్రజలు వడదెబ్బను ఎదుర్కొంటున్నారు. ఉట్నూరు ప్రభుత్వ హాస్పిటల్?కి రోజూ 400 మందికి పైగా ప్రజలు చికిత్స తీసుకుంటున్నారు. ఇందులో కొందరు వాంతులు, విరేచనాలు, జ్వరాల బారిన పడుతున్నారు.

**ఆరు పడకల ఆసుపత్రిలో రోగుల ఇక్కట్లు**
ఇంద్రవెల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజు 300కు పైగా రోగులు వస్తుంటారు. ఈ ఆసుపత్రిలో ఆరు పడకలు మాత్రమే ఉన్నాయి. దీంతో రోగులు ఎక్కువ మంది వెళితే ఇబ్బంది పడాల్సి వస్తుంది. దీనికి తోడుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే అంతా చీకటిమయం అవుతుంది. దీనివల్ల ఫ్రిజ్?లో నిల్వ చేసే మందులు పాడయ్యే అవకాశం ఉంది.

**ఎండ తీవ్రత నుంచి జాగ్రత్తపడాలంటే తీసుకోవాల్సిన చర్యలు**
రోజులో 3 లీటర్ల కన్నా ఎక్కువగా నీరు తాగాలి. దోసకాయ, కీర లాంటి శరీరాన్ని చల్లబరిచేవి తినాలి. కూల్?డ్రింక్స్?కు? దూరంగా ఉండాలి. నిమ్మకాయ రసం, ఓఆర్?ఎస్, మజ్జిగ తాగడానికి ప్రయత్నించాలి. కాటన్ బట్టలను వేసుకోవాలి. దీనివల్ల ఇరిటేషన్ ఉండదు. కంఫర్ట్?గా ఉండగలుగుతారు. కాఫీ, టీలు డీహైడ్రేషన్?కు కారణమవుతాయి. వాటికి కొన్నిరోజులు దూరంగా ఉండడం మేలు. చిన్నారులు, వృద్ధులు మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎక్కడికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండి విశ్రాంతి తీసుకోవాలి. పిల్లలకు డీహైడ్రేషన్? వల్ల కొన్ని గంటల వరకు మూత్రం రాకపోవడం వల్ల ఇబ్బంది పడుతుంటారు. అంతేకాక శ్వాస తీసుకోవడంలోను సమస్యలు వస్తాయి. అపుడు పిల్లలను ఆసుపత్రికి తీసుకు వెళ్లాలి. వాంతులు, విరేచనాలు, వడదెబ్బతో ఇబ్బందులు పడితే హాస్పిటల్?కు వెళ్లాలి.

# రేపు ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన

### పార్టీ ముఖ్య నేతలతో భేటీ
ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాష్ట్రంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల 20 నిమిషాలకు ప్రధాని కర్ణాటక నుంచి బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో హెచ్?ఐసీసీకి చేరుకుని రూ.9 వేల 400 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. అక్కడి నుంచి హైటెక్ సిటీలోని సింధు హాస్పిటల్ ప్రారంభిస్తారు. తిరిగి బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుని పార్టీ ముఖ్య నేతలతో భేటీ కానున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయా పరిస్థితులపై ఆరా తీసి నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో పరేడ్ మైదానానికి చేరుకుని బహిరంగ సభలో పాల్గొనున్నారు.

### జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా శంకుస్థాపన
నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనలో రూ.9 వేల 4వందల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా, గూడెబెల్లూరు నుంచి మహబూబ్‌నగర్ వరకు జాతీయ రహదారి-167ను నాలుగు లేన్లుగా విస్తరించే పనులకు పీఎం శ్రీకారం చుట్టున్నారు. హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి చేస్తున్న జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాకు కూడా మోదీ శంకుస్థాపన చేయనున్నారు.

### అభివృద్ధితో పాటు రాజకీయంగా ఉంటుంది
వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో అభివృద్ధి చేసిన పీఎం మిత్రా పార్క్‌ను ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఆయిల్ మల్కాపూర్ టెర్మినల్ ప్రాజెక్ట్‌ను కూడా దేశానికి అంకితం చేయనున్నారు. చివర్లో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని బహిరంగసభ పనులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో కలిసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. ప్రధాని పర్యటన అభివృద్ధితో పాటు రాజకీయంగా ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

### 2,620 మంది సిబ్బందితో బందోబస్తు
ప్రధాని పర్యటనను దృష్టిలో పెట్టుకుని పోలీసులు పరేడ్ గ్రౌండ్‌తో పాటు పరిసరాల్లో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. ప్రధాని పర్యటనకు 2,620 మంది సిబ్బందితో బందోబస్తుతో పాటు పరిసరాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు మల్కాజ్‌గిరి సీపీ సుమతి తెలిపారు.

### ప్రధాని పర్యటనపై సర్వత్రా ఆసక్తి
పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికల్లో గెలుపు తర్వాత నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు రానున్నారు. బీజేపీ తెలంగాణపై దృష్టి పెట్టిందన్న ప్రచారం నడుమ ప్రధాని పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయన రాజకీయంగా ఎలాంటి ప్రసంగం చేయనున్నారనే అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.

### సీఎంకు ఆహ్వాన పత్రిక
రేపటి ప్రధాని పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొనాలని జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి కృష్ణప్రసాద్ సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## సింధూ జలాల నిలిపివేతపై పాక్ నాటకం

- ఆ ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేయాలి-
- మాజీ ఐఏఎస్ అధికారి కేబీఎస్ సిద్ధు విశ్లేషణ

**టీ మీడియా, మే9,ఢిల్లీ బ్యూరో :**
సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసిన అంశంపై పాకిస్థాన్ అనవసర రాద్ధాంతం చేస్తోంది. దీనిపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అధ్యక్షుడికి ఏప్రిల్ 23న పాకిస్థాన్ ఫిర్యాదు చేసింది. దీంతో పాకిస్థాన్ వాస్తవిక ఫలితం కంటే అంతర్జాతీయ అభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికే అధిక ప్రాధాన్యం ఇస్తోందని తేటతెల్లమైంది. ఈ మేరకు విశ్లేషణతో మాజీ ఐఏఎస్ అధికారి కేబీఎస్ సిద్ధు 'సేవియర్స్' మేగజైన్‌కు ఓ వ్యాసాన్ని రాశారు.



**భారత్ భద్రతాపరమైన ఆందోళనలకు పరిష్కారమేది?**
"2025 ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసింది. భారత్ నిర్ణయం అమల్లోకి వచ్చి సరిగ్గా ఏడాది పూర్తయిన సందర్భంగా, దీనిపై 2026 ఏప్రిల్ 23న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అధ్యక్షుడికి పాక్ లేఖ రాసింది. సింధూ నదీ జలాల ఒప్పందం అనేది ఒక ద్వైపాక్షిక భద్రత, జలసంబంధ సమస్య. ఇప్పుడు దీన్ని ప్రపంచ మానవతా సంక్షోభంగా చిత్రీకరించడానికి పాక్ ప్రయత్నిస్తోంది. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారత పౌరులు మరణించారు. ఈ ఘాతుకానికి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులే కారణమని ఆరోపిస్తూ సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ ఆపేసింది. ఈ అంశాన్నీ అంతర్జాతీయ సమాజం గుర్తించాలి. సింధూ నదికి సంబంధించి ఎగువ పరీవాహక దేశంగా భారతదేశ స్థానాన్ని అనేక అంతర్జాతీయ విశ్లేషణలు విస్మరిస్తున్నాయి. భారతదేశ భద్రతాపరమైన ఆందోళనలను తగినంతగా పరిష్కరించడంలో విఫలమవుతున్నాయి. సింధూ నదీ జలాలకు సంబంధించి భారత్ తీసుకున్న చర్యలను కేవలం పాకిస్థాన్ దౌత్య ఎత్తుగడకు ప్రతిస్పందనగానే చిత్రీకరించేలా అంతర్జాతీయ స్థాయిలో కథనాలు వస్తుండటం ఆందోళనకరం" అని కేబీఎస్ సిద్ధు విశ్లేషించారు.

**చాకచక్యమైన దౌత్య నాటకం**
"ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సింధూ నదీ జలాల ఒప్పందం అంశాన్ని పాక్ లేవనెత్తడం అనేది చాకచక్యమైన దౌత్య నాటకం. అంతర్జాతీయ ప్రపంచ వాణిజ్యం అనేది దాని సొంత వివాద పరిష్కార యంత్రాంగాలను కలిగి ఉన్నందున, ఈ ఒప్పందంపై భద్రతా మండలికి అధికార పరిధి లేదు. ఇలాంటి చర్యల ద్వారా పాకిస్థాన్ క్రియాత్మక చట్టపరమైన ఫలితం కంటే, ఆ అంశాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించడానికే అధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టమవుతోంది" అని కేబీఎస్ సిద్ధు తెలిపారు.

**పఠాన్‌కోట్‌లో బుల్డోజర్ యాక్షన్‌లా స్పందించాలి!**
"పాకిస్థాన్ వైపు నుంచి సీమాంతర ఉగ్రవాదం కొనసాగితే, సింధూ నదీజలాల ఒప్పందం తాత్కాలిక నిలుపుదలకు మించిన నిర్ణయాన్ని భారత్ తీసుకోవాలి. అవసరమైతే ఆ ఒప్పందాన్ని పూర్తిగా అధికారికంగా రద్దు చేసే అంశాన్ని పరిశీలించాలి. ఈ ఒప్పందంపై పాక్ అంతర్జాతీయ స్థాయిలో రాద్ధాంతం చేస్తున్నందుకు భారత్ ప్రతిస్పందన అనేది ఐక్యరాజ్యసమితిలో దౌత్యపరమైన తిరస్కరణగానే కాకుండా, పఠాన్‌కోట్‌లో బుల్డోజర్ యాక్షన్‌లా ఉండాలి" అని కేబీఎస్ సిద్ధు అభిప్రాయపడ్డారు.

**జల విధానంలో వ్యూహాత్మక మార్పు అవసరం**
"నదీ జలాలను నిల్వ చేసేందుకు, వాటిని అవసరమైన ప్రాంతాలకు మళ్లించేందుకు భారత్ వద్ద తగినన్ని మౌలిక సదుపాయాలు, జల ప్రాజెక్టులు లేవు. దీనివల్ల దేశ తూర్పు భాగంలోని నదుల నుంచి బిలియన్ల క్యూబిక్ మీటర్ల నదీ జలాలు పాకిస్థాన్‌లోకి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, జమ్ము కశ్మీర్ సరిహద్దులోని షాపూర్ కంది డ్యామ్, జమ్ము కశ్మీర్‌లోని ఉజ్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు వంటి జల ప్రాజెక్టుల పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. అయితే ఇప్పుడు వాటి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, భారతదేశ జల విధానంలో దీర్ఘకాలిక వ్యూహాత్మక మార్పు జరగాల్సిన అవసరం ఉంది" అని కేబీఎస్ సిద్ధు విశ్లేషించారు.

## ప్రధాని మోదీ బహిరంగ సభ..

- హైదరాబాద్‌లో ట్రాఫిక్

### ఆంక్షలు: సీపీ సుమతి



**టీ మీడియా, మే 9, హైదరాబాద్:** హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు నగర యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సభకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై నగర పోలీస్ కమిషనర్ సుమతి కీలక వివరాలను వెల్లడించారు. సభను ప్రశాంతంగా నిర్వహించేందుకు సుమారు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించారు. బహిరంగ సభ దృష్ట్యా.. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకూ పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ స్పష్టం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లపై ఎక్కడైనా వాహనాలను పార్క్ చేస్తే.. వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశామని, వాహనదారులు పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు..

## మోడీ, రాహుల్ చెప్పండి..

- బండి కుమారుడిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు?



**టీ మీడియా, మే 9, హైదరాబాద్ బ్యూరో :** కేంద్రమంత్రి బండి సంజయ్ కొడుకుపైన నమోదైన ఫోక్సో కేసుపై భారత రాష్ట్ర సమితి కేటీఆర్ తీవ్రస్వరంతో స్పందించారు. బాధితురాలపై ఉల్టా కేసు పెట్టడంపై మండిపడిన ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం పైనా పలు ప్రశ్నలు సంధించారు. ఆ బాధిత బాలిక పరిస్థితి, ఆమె కుటుంబంపై జరుగుతున్న వేధింపులపై తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు కేటీఆర్. నరేంద్ర మోదీని ఉద్దేశించి.. మీ 'బేటీ బచావో' కేవలం ఒక నినాదమేనా? కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై మీరు ఎలాంటి చర్య తీసుకోబోతున్నారు? మంత్రి తనయుడు కాబట్టి అతడికి మినహాయింపు ఉంటుందా? బండి సంజయ్ ఎప్పుడు రాజీనామా చేస్తారు? ఆయనను మంత్రివర్గం నుండి ఎప్పుడు బర్తరఫ్ చేస్తారు? అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. అంతేకాదు అధికారంలోని కాంగ్రెస్‌ను కూడా కేటీఆర్ వదల్లేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని ఆయన సూటిగా ప్రశ్నించారు. 'తెలంగాణలో మీ పార్టీ ఎలాంటి 'జంగిల్ రాజ్' నడుపుతోంది? ఒక మైనర్ బాలిక అన్ని ఆధారాలతో వచ్చినప్పుడు పోలీస్ శాఖ అత్యంత వేగంగా ఎందుకు స్పందించలేదు? కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఇతర౹ుఉజూఉ నేరస్తుల మాదిరిగానే కేసు నమోదు చేసి ఎందుకు విచారణ జరపడం లేదు? మైనర్ బాలికపైనే ఎదురు కేసు ఎందుకు పెట్టారు? ఉన్నావ్ కేసులో మాదిరిగా.. రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి బాధితురాలికి, ఆమె కుటుంబానికి అండగా నిలబడతారా? ఉన్నావ్ తరహా ఉద్యమం తెలంగాణ బాధితులకు వర్తించదా? భారతీయ జనతా పార్టీకి తెలంగాణ కాంగ్రెస్ ఒక ఫ్రాంచైజీలా పనిచేస్తోందా? ఒక మైనర్ బాలిక గౌరవం విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ఒక అపవిత్రమైన, అసహ్యకరమైన ఒప్పందానికి వచ్చాయా?' అని కేటీఆర్ రెండు జాతీయ పార్టీలను కడిగిపారేశారు. ఓ 17 ఏళ్ల అత్యాచార బాధితురాలు, ఆమె కుటుంబం ఒక ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయించుకోవడానికే మూడు నెలలకు పైగా ఎందుకు పోరాడాల్సి వస్తోంది? అని కేటీఆర్ ప్రశ్నించారు. మనం ఎంతటి దుర్భరమైన, భయంకరమైన నరకంలో జీవిస్తున్నామో ఆ కుటుంబం కష్టం చూస్తే అర్థమవుతుంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలిని, ఆమె కుటుంబాన్ని నేరస్థుల్లా చూస్తూ ఎందుకు వేధిస్తున్నారు? ఆ మైనర్ బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేసింది. న్యాయం కోసం వారు మూడు నెలలుగా తిరుగుతున్నారు. ఇప్పుడు మీరు ఆమెనే నిందిస్తున్నారు? ఏ నిబంధన ప్రకారం తెలంగాణ పోలీసులు ఒక మైనర్ బాలికపై హనీ-ట్రాప్, వసూళ్ల కేసు నమోదు చేశారు? మన మహిళల గౌరవం కోసం గతంలో అణచివేతదారులతో, ప్రభుత్వాలతో పోరాడాం. ఆడబిడ్డల రక్షణ కోసం అవసరమైతే మరో మిలియన్ సార్లు మళ్ళీ పోరాడుతాం' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.